Eenadu

Dt 16/05/17.

# ఎన్నో సవాళ్లు అధిగమించి మెట్రో రైలు నిర్మాణం

## హైదరాబాద్ మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి



హెచ్ఎంఆర్ ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి

రాయదుర్గం, న్యూస్‌టుడే: ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం(పీపీపీ)తో నిర్మిస్తున్న అతి పెద్ద రైలు ప్రాజెక్ట్ మెట్రోరైలని హైదరాబాద్ మెట్రోరైల్ ఎండి ఎన్వీఎస్‌రెడ్డి అన్నారు. గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా(ఎస్కీ)లో సోమవారం జాతీయ సాంకేతిక దినోత్సవం నిర్వహించారు. దీనికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మహానగరాలకు మెట్రోరైలు రవాణా వ్యవస్థ అనే అంశంపై ఆయన ప్రసంగించారు. విశ్వనగరంగా తీర్చుదిద్దుతున్న నగరంలో రవాణా వ్యవస్థ కీలకంగా నిలుస్తోందన్నారు. పీపీపీ విధానం ద్వారా నగరంలో మెట్రోరైలు కష్టసాధ్యమని తన గురువు శ్రీధరన్ చెప్పినా.. సుసాధ్యం చేయాలని దృఢనిశ్చయానికి వచ్చి ప్రారంభించి పూర్తి చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఎన్నో సవాళ్లను అదిగమించి మెట్రో రైలు పాజెక్ట్‌ను పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. పేద, ఉన్నత వర్గాలు, చిన్నా పెద్దలందరికీ ఈ రైలు ఉపయోగపడాలనేదే తమ లక్ష్యమన్నారు. ప్రాజెక్టులో భద్రతకు పెద్ద పీట వేశామని, తొలిసారి సీబీటీసీ(కమ్యూనికేషన్ బేస్డ్ ట్రెయిన్ కంట్రోల్) సాంకేతికతను వినియోగిస్తున్నట్లు వెల్లడించారు. బస్ స్టేషన్‌లు, ఎంఎంటీఎస్ స్టేషన్‌లకు అందుబాటులో ఉండేలా మెట్రో